15CTR1:15CTR1.qxd 11/14/2026 11:27 PM Page 1

తిరుపతి - చిత్తూరు

30 ఏళ్ళ ప్రస్థానం 30 వార్షికోత్సవం 1996 - 2026
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ముసుగు దొంగల సంచారం

జనం ఆందోళన



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త
కుప్పం పట్టణ సమీపంలోని తంబిగానిపల్లి, రాజీవ్ కాలనీ ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ముగ్గురు మంది గుర్తుతెలియని ముసుగు దొంగలు సంచరించినట్లు స్థానికులు సీసీటీవీ కెమెరాల్లో గుర్తించారు. వీరు చోరీలకు పాల్పడేందుకే ముసుగులు ధరించి వచ్చారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంగా పోలీసు అధికారులు ముసుగు దొంగలను అదుపులో తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్ద నంది సేవ



శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న కార్తీక మాసం సందర్భంగా ఈ ఏడాది భక్తులు నంది సేవలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. శనివారం తమిళనాడుకు సమీపంలోని మీంజూరుకు చెందిన నిరంజన్ కుమార్ కుటుంబసభ్యులు సొమ్ములు చెల్లించారు. శనివారం రాత్రి స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ తేరువీధిలోని అలంకార మండపం వద్ద స్వామి వారిని బంగారు నంది వాహనం, అమ్మవారిని బంగారు సింహా వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.



సిసికెమెరాల నిఘాలో పంచాయతీ ఎన్నికలు

అవసరమైతే అదనపు పోలీసు బలగాలు
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త :
స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. శనివారం తిరుపతిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఐజీపీ రాజకుమారి, ఎన్నికల పరిశీలకులు ఎం. వరప్రసాద్ తదితర అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గత నాలుగు నుండి ఐదు నెలలుగా ప్రణాళికాబద్ధంగా సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన శాఖల ఉన్నతాధికారులు, కార్యదర్శులు, కమిషనర్లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. ఓటర్ల జాబితాలను వార్డుల వారీగా ఖరారు చేసి సంబంధిత అధికారులకు అందజేశామని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలను కూడా ముందుగానే గుర్తించినట్లు తెలిపారు. ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో డిప్యూటీ మేయర్, డిప్యూటీ చైర్మన్ ఎన్నికల ప్రక్రియను నవంబర్ 23వ తేదీకి ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ ఎన్నికలు నవంబర్ 19న, జడ్పీ చైర్మన్ ఎన్నికలు నవంబర్ 20న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో ఎన్నికలు పూర్తయిన 100 పట్టణ స్థానిక సంస్థల పాలకవర్గాల ఏర్పాటు నవంబర్ 23న జరగనుందని, ఆ రోజున ప్రమాణ స్వీకారం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పదవీకాలం ప్రారంభమవుతుందని వివరించారు. మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి నవంబర్ 12న నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. వీటిలో నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని కమిషనర్ తెలిపారు. మొదటి విడత ఎన్నికలకు నవంబర్ 13న నోటిఫికేషన్ విడుదల చేశామని, రెండో విడత నోటిఫికేషన్ నవంబర్ 16న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 12 జిల్లాల్లో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు యంత్రాంగాన్ని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రం, పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు వీడియోగ్రఫీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఓటర్లను కోరారు.

శ్రీకాళహస్తిలో మొదటి రోజు...

కౌన్సిలర్లకు 15 నామినేషన్లు

-చైర్మెన్ పదవికి ఒక నామినేషన్



నామినేషన్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు దృశ్యం

శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో సాధారణ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ శనివారం ప్రారంభం అయ్యింది. మొదటి రోజు 44 వార్డు కౌన్సిలర్లకు 15 నామినేషన్లు దాఖలైనట్లు, అలాగే చైర్మెన్ అభ్యర్థిత్వానికి ఒక నామినేషన్ దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు అనుకూలంగా ఐదు చోట్లు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 44వార్డులకు గాను శనివారం నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో 34 వార్డు (ఊరందూరు) నుంచి బొజ్జల కుటుంబానికి చెందిన జంగాల పల్లి తులసీ రామ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసారు. ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్‌ను దాఖలు చేసారు. ఆయనతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు,మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు మాజీ జడ్‌పిటిసి సుబ్బారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, కృష్ణమ నాయుడు తదితరులు రాగా ఆయన నామినేషన్ దాఖలు చేసారు. కాగా ఎన్నికల అధికారి అందించిన సమాచారం మేరకు చైర్మెన్ పర్సన్ పదవికి సిపిఎం నుంచి ఒక నామినేషన్ దాఖలైంది. తెలుగుదేశం పార్టీ నుంచి 5 నామినేషన్లు, వైకాపా నుంచి 7, బిజెపి నుంచి 3 దాఖలయ్యాయి.వైకాపా నుంచి కంఠా ఉదయ్ (30వార్డు) 28వ వార్డు నుంచి ఉత్తరాజి శరవణ కుమార్, కృష్ణవేణి,25వ వార్డు నుంచి చిరినాగేశ్వరరావు నామినేషన్లను దాఖలు చేసినట్లు సమాచారం.కాగా తెలుగుదేశం తరఫున పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మూడు నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. ఎన్నికల కమిషనర్ జారి చేసిన ఆదేశాల మేరకు చైర్‌పర్సన్ వార్డు సభ్యుల పదవులకు పోటీ చేయు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించుటకు 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. చైర్‌పర్సన్ పదవికి పోటీ చేసే వారికి మున్సిపల్ కార్యాలయం మొదటి అంతస్థులో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. 1 నుంచి 8వ వార్డు వరకు కౌన్సిలర్లు అరుంధతి నగర్-01 స్వర్ణ వార్డు సచివాలయం మున్సిపల్ కార్యాలయం ప్రాగణం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 నుంచి 16 వ వార్డు వరకు మెప్మాభవనం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు వివరించారు. 17 నుంచి 32 వార్డుల వరకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. 33 నుంచి 44వ వార్డు వరకు మల్లిపర్వస్ హాల్ ఆర్టిఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాడు చేసినట్లు వివరించారు. ఎన్నికల కార్యక్రమం గురించి వివ రిస్తూ ఈ నెల 14న ఓటర్ల జాబితాతో పాటు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యిందని వివరించారు. 16 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఈ నెల 19న మధ్యాహ్నం 3గంటల లోపుల ఏర్పాటు చేసినట్లు తుది జాబితాను సాయంత్రం ప్రకటించబడుతుందని వివరించారు.

పీజీఆర్ఎస్ సేవలపై

ప్రజలకు ఫీడ్‌బ్యాక్

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్..



తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత మెరుగు పరిచేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీదారులకు అందుతున్న సేవలు, వారి సమస్యల పరిష్కారంపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, ఫీడ్‌బ్యాక్‌ను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం తెరుచుకునే పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పేజీలో అవసరమైన వివరాలను నమోదు చేసి తమ అభిప్రాయాలను సమర్పించవచ్చన్నారు. ఈ విధానం ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించి, పీజీఆర్ఎస్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధించి తమ అభిప్రాయాలు, సూచనలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేసి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

పనపాకం వద్ద రోడ్డు ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొన్న సుమో : నలుగురు దుర్మరణం







చంద్రగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త:
ముందు వెళుతున్న టిప్పర్‌ను వెనుక వస్తున్న సుమో ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళితే బంగారు పాళ్యం మండలం,జికెవి పూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ (31), సిద్దయ్య (65), సుబ్రమణ్యం (68),రజినీ (55) శనివారం సుమోలో తిరుమలకు బయలు దేరారు. పనపాకం పంచాయతీ, జక్కలవారిపల్లి వద్ద ముందు వెళుతున్న టిప్పర్ స్పీడ్ బ్రేకర్ల వద్ద వేగం తగ్గించడంతో వెనుక వస్తున్న సుమో అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పురుషులు, ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరొక వ్యక్తి ఆసుపత్రిలో వైద్యచికిత్సలు పొందుతూ తుదిశ్వాస విడి చారు. ఆరు లేన్ల జాతీయ రహదారిపై పనపాకం వద్ద అర్ధాంత రంగా ఆగిపోయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల కారణంగా ఈ ప్రాంతంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అనేక మంది అశువులు బాస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆగి పోయిన

నేటినుంచి పంచాయతీ 'పోరు'కు నామినేషన్లు



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త
పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకమైన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో తొలి ఘట్టం ఆదివారం మొదలుకానుంది. ఈనెల 15-17 తేదీల మధ్య ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులనుంచి అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 18న నామినేషన్ల పరిశీలన, 19న అప్పీళ్లు, 20న అప్పీళ్లపై తీర్మానం, 21న నామినేషన్ల ఉపసంహరణ ఆపై ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాలను అధికారులు ప్రకటిస్తారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. ఈనెల 26వతేది ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ఎన్నికలు జరుగుతాయి. మధ్యాహ్నం 2గంటలనుంచి ఓట్ల లెక్కింపు, ఆపై ఫలితాల ప్రకటన ఉంటుంది. కాగా కుప్పం నియోజకవర్గంలో మొత్తం 92 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. కుప్పం మండలంలో 29 పంచాయతీలు, శాంతిపురంలో 23, రామకుప్పంలో 22, గుడుపల్లె మండలంలో 18 పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ల స్వీకరణకు కుప్పం మండలంలో 7 కేంద్రాలు, శాంతిపురంలో 6 కేంద్రాలు, రామకుప్పంలో 5, గుడుపల్లెలో 5 నామినేషన్ కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఇక నామినేషన్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు కుప్పం ఎఎస్పీ బి.హేమంత్ పటిష్ట బందోబస్తుకై చర్యలు చేపట్టారు.

ప్రశాంత పంచాయతీ నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు

ఎస్పీ తుషార్ డ్యూడి



చిత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త:
జిల్లాలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిందని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఇద్దరు ప్రతినిధులకు మాత్రమే నామినేషన్ కేంద్రం లోకి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ర్యాలీలు, ఊరేగింపులు, గుంపులుగా చేరడం, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 100 నుండి 200 మీటర్ల వరకు జన సమూహాలు గుమి గూడకుండా పోలీసులు పర్యవేక్షించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ సెక్షన్ 30, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలులో ఉన్నా యన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన, శాంతి భద్రత లకు విఘాతం కలిగించినా, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శాస్త్రోక్తంగా ధర్మశాస్త్ర హోమం



తిరుపతి, నవంబర్ 14 ప్రభాతవార్త:
టిటిడి కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధర్మశాస్త్ర హోమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యాగశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విశేష పూజలు, హోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, స్వామివారికి నివేదన, హారతి నిర్వహించారు. హోమ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం నవగ్రహ హోమం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ దామోదరం, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తజనం

తిరుచ్చి వాహనంపై దేవేరులతో శ్రీనివాసుడు



చంద్రగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఊహించని రీతిలో భక్తులు పోటెత్తారు. శని, ఆదివారాలు సెలవులు రావడంతో తిరుమలలో రద్దీ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఆ తాకిడి శ్రీనివాస మంగాపురంను తాకింది. దీంతో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి ఆలయానికి చేరుకుని లఘు దర్శనంను ఏర్పాటు చేసి భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్త కుండా అధికారులను అప్రమత్తం చేశారు. ఆలయ సూపరింటెండెంట్స్ హరికృష్ణ, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ఆనుంబట్టు ధనశేఖర్ తమ సిబ్బందితో క్యూలైన్లను క్రమబద్ధం చేస్తూ భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం శ్రీనివాసుడు శ్రీదేవి భూదేవి సమేతుడై తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు.

నామినేషన్ల హడావిడిలో...నిలిచిపోయిన అంబులెన్స్



శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో నాయకుల ర్యాలీలు, అభ్యర్థుల తరలింపుతో ప్రధాన రహదారులు జామ్ అయ్యాయి. ఈ గందరగోళంలో అత్యవసర సేవల కోసం వెళ్తున్న *108* అంబులెన్స్ కూడా ట్రాఫిక్ లో చిక్కుకు పోయింది. కొన్ని నిమిషాల పాటు అంబులెన్స్ ముందుకు కదలలేకపోయింది. ఓ ప్రాణం కోసం పరుగులు పెడుతున్న అంబులెన్స్ నిలిచిపోవడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలిలో పరిస్థితి మరీ దారుణంగా మారింది ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద. బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి అడ్డుపడటంతో కూడలి పూర్తిగా జామ్ అయింది.

తరతరాల తిరుమల సంప్రదాయానికి అడ్డంకులా?

కొప్పర వంశస్థుల ఆవేదన



తిరుపతి రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:
తరతరాలుగా కొనసాగిస్తున్న తిరుమల శ్రీవారి సేవా సంప్రదాయానికి పరిమితులు విధించడం తమ కుటుంబాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందని కొప్పర వంశస్థులు వాపోతున్నారు. శనివారం కొప్పరవాళ్ళపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొప్పెర సాయి సురేష్ మాట్లాడుతూ సుమారు 1821 నుంచి కొనసాగుతున్న ఆచార వ్యవహారాలను యథావిధిగా నిర్వహించుకునేందుకు టీటీడీ అధికారులు అనుమతులు కల్పించాలని కోరుతున్నారు. కొప్పర వంశస్థుల కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తమ పూర్వీకులు సుమారు 1821 జూలై 25వ తేదీ నుంచి తిరుమల శ్రీవారికి కొప్పర గంగాళం, వస్త్రాలు తదితర సమర్పణలను తోమాల సేవతో పాటు కుటుంబ సమేతంగా నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రతి ఏకాదశి, శుక్రవారం లేదా మంగళవారం తమ కుటుంబ సంప్రదాయం ప్రకారం ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పర్వదినాల్లో ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నామని వివరించారు. అయితే 2024 సంవత్సరం నుంచి దేవస్థానం అధికారులు తమ కుటుంబ సంప్రదాయానికి అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా, కార్యక్రమాల్లో పాల్గొనే వారి సంఖ్యను కేవలం ఆరుగురికే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని యథావిధిగా నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 20వ తేదీన ఏకాదశి సందర్భంగా కూడా ఆరుగురికే అధికారికంగా అనుమతి ఇచ్చారని, మరో నలుగురికి మాత్రమే మౌఖికంగా అనుమతిస్తామని చెప్పినట్లు వెల్లడించారు. వాస్తవానికి సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణకు కుటుంబంలోని మహిళలు 8 నుంచి 10 మంది, ఇతర కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 30నుంచి 40మంది వరకు అవసరమవుతారని వివరించారు. కుటుంబ సంప్రదాయంలో భాగంగా నిర్వహించే పూజలు, సమర్పణలు, ఇతర ఆచారాలకు ఇంతమంది పాల్గొనాల్సి ఉండగా, అధికారికంగా ఆరుగురికి, అనధికారికంగా మరో నలుగురికి మాత్రమే అనుమతి ఇవ్వడం వల్ల సంప్రదాయ పరిరక్షణకు విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఈ ఆచారాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. టీటీడీ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి, కుటుంబ సభ్యులందరూ సంప్రదాయబద్ధంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా తగిన అనుమతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కే.కుమార్, కే.కృష్ణమూర్తి, కే.చంద్రకళ కే.నాగరాజు కే కీర్తి కే సాయి మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో 3కె మారథాన్



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త
ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కెసి హాస్పిటల్స్, లయ స్పోర్ట్స్‌క్లబ్ అధ్వర్యంలో శనివారం 3కె మారథాన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంను కుప్పం ఎఎస్పీ బి.హేమంత్ జెండా ఊపి ప్రారం భించారు. పట్టణంలోని ప్రధాన వీధు ల్లో మారథాన్ ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా కెసి ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్యకృష్ణ, డాక్టర్ శిల్ప, డాక్టర్ సాయిప్రియ ప్రజలకు మధుమేహ వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపుపై అవగాహన కల్పించారు. ఉచితంగా 300 మందికి చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అర్బన్ సిఐ జి.టి.నాయుడు, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచులు గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్,సభ్యులు ప్రసాద్, చరణ్, ఏకాంబరం, నితిన్, అవెంబర్స్ ఫిట్‌నెస్ క్లబ్, క్రాఫ్ట్‌బలనీ నిర్వాహకులు పాల్గొన్నారు.

15CTR 2:15CTR 2.qxd 11/14/2026 11:24 PM Page 1

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

నేటి నుంచి గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు నామినేషన్లు

ఏకగ్రీవ ఎన్నికకు ప్రభుత్వం ప్రోత్స కాలు అందజేత

ఓబులవారిపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలంలో ఉన్న 22 పంచాయతీలకు సంబంధించి గ్రామ సర్పంచ్, గ్రామ వార్డులకు సంబంధించి 15వ తేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ జరగనున్నట్లు ఎంపీడీవో రాజేంద్ర. యు పి ఆర్ డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండా ఓబులవారిపల్లిలో రెండు నామినేషన్ సెంటర్లు, అలాగే ముఖవారిపల్లిలో రెండు, కొర్లకుంటలో రెండు, మంగంపేటలో రెండు నామినేషన్లకు సంబంధించి సెంట్రల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఏకగ్రీవాలకు ప్రభుత్వం ప్రోత్స హాలు ఏర్పాటు చేయనున్నారు.

నామినేషన్లకు ఆటంకాలు కలిగిస్తే క్రిమినల్ కేసులు

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



చిట్వేలి, నవంబర్ 14, ప్రభాతవార్త: చిట్వేలి మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి నవంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియకు ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్ఐ వినోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేటాయించిన 6 నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి, ఆయనను బలపరిచే వ్యక్తి మాత్రమే నామినేషన్ కేంద్రాలకు రావాలని, ఇతరులు అక్కడికి రావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా స్వచ్ఛందంగా నామినేషన్లు దాఖలు చేసేందుకు వస్తే వారిని అడ్డుకోవడం, బెదిరించడం లేదా ఆటంకాలు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జననేత ముక్కా వరలక్ష్మికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

ఓబులవారిపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలం ముక్కు వారిపల్లి గ్రామంలో కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి స్వగృహంలో ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మికి, పలువురు కూటమి నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అలుపెరుగని ప్రజా పాలనలో ఇంటింటికి తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం, లబ్ధిదారులకు అండగా ఉండడం ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా గుడి, బడికి ఆర్థిక సహాయం అందించి జనం గుండెల్లో చిరస్థాయిగా సుస్థిర స్థానం కల్పించుకున్నారని, ఆమెకి ఆయురారోగ్యాలు భగవంతుడు కలగజేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నాయకులు జయ ప్రకాష్ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు గ్రంథాలయంలో 59వ గ్రంథాలయ వారోత్సవాలు

పూతలపట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త



చిత్తూరు ఉభయ జిల్లాల చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి వారోత్స వాలను చాచా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి వారోత్స వాలను ప్రారం భించారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాల యాప్‌ను అందరూ కూడా ఉపయోగించుకొని గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు 14 నవంబర్ నుంచి 20 వరకు జరిగేటువంటి ఈ వారోత్స వాల కార్యక్రమాల భాగంగా విద్యార్థులు అందరూ కూడా విచ్చేసి అన్ని కార్యక్రమాల పాల్గొని పోటీలు నిర్వహించేటువంటి సమయంలో పాల్గొని వారికి బహుమతులు తీసుకోవాల్సిందిగా ఆహ్వానం పలికారు. పూతలపట్టు ఎంఈఓ ఈశ్వర్ పిళ్ళై మాట్లాడుతూ రోజుకి అర్ధగంటైనా పుస్తకాలు గ్రంథాలయంలోకు చదవాలని వారి విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు గోపి మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచాలంటే గ్రంథాలయాలు దాని కారణమన్నారు. ఉపాధ్యాయులు నాదముని మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా మెంబర్షిప్ చేరాలని ప్రతిరోజు గ్రంథాలయానికి రావాలని పిలువనిచ్చారు. ఈరోజు జరిగే ఎటువంటి జీకే టెస్ట్ క్విజ్ కాంపిటీషన్స్ న్యాయ నిర్ణయతగా వ్యవహరించారు. బీడీసీ నిర్వాహకులు మాధవి పురుషోత్తం పాల్గొన్నారు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా ప్రారంభమైంది.

ఘనంగా పాఠశాలలో బాలల దినోత్సవం, బాలల హరిత మహోత్సవం

పూతలపట్టు, నవంబర్ 14 ప్రభాతవార్త



బాలల దినోత్స వం, బాలల హరిత మహోత్స వం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిసిఓ టి. పద్మజ ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలకు వన్నె తెచ్చారు. వారితో పాటు నెట్ జీరో క్లస్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కె. శశాంక్ కుమార్, జి. గోపీ కృష్ణ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ టి. పద్మజ, నెట్ జీరో క్లస్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పాఠశాల కిచెన్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, సుస్థిర జీవన విధానం యొక్క ఆవశ్యకతను వారు చాటి చెప్పారు. అనంతరం పద్మజ మాట్లాడుతూ బాలల దినోత్స వ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను విద్యార్థులకు బోధించారు. మొక్కల పట్ల ప్రేమను పెంచుకోవాలని, పచ్చదనాన్ని సంరక్షిస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణ హితమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెట్ జీరో క్లస్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కె. శశాంక్ కుమార్, జి. గోపీ కృష్ణ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతుల గురించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారి రేపటి భవిష్యత్తుకు ఒక భరోసా, ప్రతి మొక్క పచ్చని రేపటికి ఒక ఆశ అనే అర్థవంతమైన సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.

పెట్రోల్ బంకుల్లో పక్కాగా నాణ్యత ప్రమాణాలు


జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



చిత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని పెట్రోల్, డీజిల్ బంకుల్లో పక్కాగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పెట్రోల్ బంక్ యజమానులను ఆదేశించారు. కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో శనివారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వినియోగదారులకు సరైన పరిమాణంలో పెట్రోల్, డీజిల్ లను అందించాలన్నారు. ప్రతి పెట్రోల్ బంక్ లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు, నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే వినియోగదారుల సౌకర్యార్థం పెట్రోల్ బంకుల్లో తాగునీరు, మరుగుదొడ్లు, గాలి అందించే మిషన్లు, ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలను అందించాలన్నారు. ఫారం బి లైసెన్స్ జారీ ప్రక్రియలో జాప్యం నివారించడానికి ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది అన్నారు. అవసరమైన అన్ని పత్రాలతో పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తు అందిన తేదీ నుండి 15 రోజుల్లోపు ఫారం బి లైసెన్స్ జారీ చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశించారన్నారు. ఫారం బి లైసెన్సు కోసం దరఖాస్తుదారులు ఫారం ఏ దరఖాస్తు, లైసెన్స్ ఫీజు చలానా, సెక్యూరిటీ డిపాజిట్ ప్రతులను సమర్పించాలన్నారు. లైసెన్స్ జారీ సమయంలో నిర్దేశించిన అర్హతలు, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరాముడు, హెచ్పీసీఎల్ ఎస్ఓ, ఐ ఓ సి ఎల్ ఎస్ ఓ, పెట్రోల్ బంకుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

తొండవాడ టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా పులికంటి మోహన్ రెడ్డి

అభ్యర్థులను ప్రకటిస్తున్న టిడిపి



చంద్రగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: తొండవాడ గ్రామ పంచాయతీ టిడిపి తరపున సర్పంచ్ అభ్యర్థిగా పులికంటి మోహన్ రెడ్డిని ఖరారు ఎంఎల్ఏ పులివర్తి నాని నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తొండవాడ మాజీ సర్పంచ్ దివంగత తపసి సత్యనారాయణ రెడ్డికి స్వయాన బావమరిది, టిడిపి సీనియర్ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డిని ఆయన వారసుడుగా ప్రకటించారు. అదేవిధంగా చంద్రగిరి సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ దుబాసి రామ్మూర్తి పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. తొండవాడలో పార్టీ సీనియర్లు మొక్కల కుమార్ రాజారెడ్డి, గిరిధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అభ్యర్థిని ప్రకటించారు. 2014 ఎంపిటిసి ఎన్నికలలో తపసి సుకన్య పోటీ ఓటమి పాలయ్యారు. అదేవిధంగా గత ఎన్నికలలో తపసి సత్యనారాయణ రెడ్డి భార్య తపసి మల్లీశ్వరి సర్పంచ్‌గా పోటీచేసి స్వల్పతేడాతో ఓటమి చెందారు. ఈ నేపథ్యంలో తపసి కుటుంబానికి న్యాయం చేయాలనేసంకల్పంతో ఇటు స్థానికనాయకులు, అటు ఎంఎల్ఏ ఏకతాటిపై నిలిచి మోహన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. నిన్నటి ఎంపిటిసి ఎన్నికలలో తొండవాడలో టిడిపి ఘన విజయం సాధించింది.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– జూనియర్ సివిల్ జడ్జి వరుణ్ తేజ్



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త సమాజంలో బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కుప్పం జూనియర్ సివిల్ జడ్జి వరుణ్ తేజ్ సూచించారు. శనివారం కుప్పం న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో పోక్సో చట్ట ం పై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలికలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులనుంచి పిల్లలకు చట్ట పరమైన రక్షణకు పోక్సో చట్ట ం ఎంతో ముఖ్యమైందన్నారు. బాలికలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలల హక్కులు, వారి భ ద్రత, చట్టపరమైన రక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ మల్లేశ్వరి, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు మేధాసంపత్తినిలయాలు

– కమీషనర్ శ్రీనివాసరావు



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త గ్రంథాలయాలు మేధాసంపత్తి నిలయాలు అని మున్సి పల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను ఆయన ప్రారంభించి ప్రస ంగించారు. పుస్తకపఠనంతో కలిగే లాభాల గురించి వివరించారు. ఈసందర్భంగా కుప్పం బాలుర హైస్కూల్, కెడిసి, కెఇసి పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వివిధ విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాప త్రాలు అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం కుప్పం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు.

నేటిబాలలే రేపటి దేశభవిష్యత్తు

– కెఇసి వైస్‌చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త సమాజంలో ఉన్న నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్‌చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం కెఇసిలో మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సునీల్ రాజ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పిల్లలు అంటే చాచా నెహ్రూకు అమితమైన ప్రేమ అన్నారు. ఆయన జన్మదినాన్ని బాలల దినోత్స వంగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విద్య యొక్క ప్రాధాన్యత, బాలల సంక్షేమం, యువతలో విలువల పెంపు తదితరాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌భాస్కరన్, పిఓలు గంగాధరన్, అరుణ్‌కుమార్, పిఆర్వో ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 15మంది ఎంపిక



కుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త కుప్పం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్ య శిబిరం విజయవంతమైంది. సుమారు వందమందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి వారిలో పదిహేను మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పిజి సెల్వం,కార్యదర్శి చరణ్, కోశాధికారి నితిన్, ఉపాధ్యక్షుడు సెంధిల్‌కుమార్, సభ్యులు ప్రసాద్, ఏకాంబరం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

శాంతిపురం, నవంబర్ 14 ప్రభాతవార్త

59వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను శనివారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి సుభాషిణి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈనెల 16–19 తేదీల్లో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. 20వతేది విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లుపూర్తి

శాంతిపురం, నవంబర్ 14 ప్రభాతవార్త



మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ తెలిపారు. మండలంలోని ఆరు నామినేషన్ కేంద్రాల్లో ఒక ఆర్వో, ఒక ఏఆర్వో, ఎనిమిది మంది సహాయక సిబ్బందిని ఏర్పాటుచేశామన్నారు. 168మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈనెల 17వతేది వరకు ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

రామకుప్పం, నవంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్స వాన్ని ఘన ంగా నిర్వ హించారు. డాక్టర్ అంబేద్కర్ గురు కులం, గ్రీన్‌వ్యాలీ పబ్లిక్ స్కూల్, అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో నెహ్రూ చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్య క్రమంలో ప్రిన్సి పాల్ కిషోర్ కుమార్, జ్యోతీశ్వర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవస్థానంలో

రైల్వేకోడూరు రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



రైల్వేకోడూరు మండలంలో ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈనెల 16 నుండి కార్తీక మాస ఉత్స వాలను నిర్వహిస్తున్నట్లు దేవ స్థానం అర్చకులు డాక్టర్ బండాత్మ కూరు సుద ర్శన్ శర్మ తెలిపారు. దేవస్థానంలో ఇరుముడి, మాలధారణ, అభిషేకాలు, పడిపూజలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శ్రీచితిరాల రామానుజన్ రంగనాయకమ్మ ట్రస్ట్ నిర్వాహకులు, భక్తుల సహకారంతో ఈ కార్తీకమాస ఉత్స వాలను వైభవపేతంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శాంతిపురం, నవంబర్ 14 ప్రభాతవార్త

కుప్పం..పలమనేర్ జాతీయ రహదారిలోని శాంతిపురం మండలం మోడల్ స్కూల్ సమీపంలో శనివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా.. శాంతిపురం మండలం మొరసనపల్లి కి చెందిన చంద్రశేఖర్ (22) శాంతిపురం నుండి ద్విచక్ర వాహనంలో తన స్వగ్రామమైన మొరసనపల్లి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలోరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాళ్ళ బూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాసపురంలో టీడీపీకి ఎదురుదెబ్బ....

వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ లావణ్య దంపతులు

తిరుపతి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:....



తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఎంపీటీసీ లావణ్య తన భర్త పవన్‌కుమార్ అలియాస్ బిట్టుతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. గతంలో ఎంపీటీసీగా గెలిచిన లావణ్య, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీలో చేరారు. ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో ఆమె భర్త బిట్టు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తుమ్మలగుంటలోని నివాసంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కలిసిన దంపతులు, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని ప్రకటించారు. అనంతరం చెవిరెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.

గాయత్రీనగర్ పార్కు సుందరీకరణకు చర్యలు



చిత్తూరురూరల్, నవంబరు 14 ప్రభాతవార్త: చిత్తూరు నగరం, 24వ డివిజన్ గాయత్రీనగర్ పార్కులో ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగంగా చిత్తూరు స్టార్ట్ సిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు పార్కులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎండుటాకులు, చెత్తకుప్పలను మున్సి పల్ సిబ్బందితో కలసి పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన 24వ డివిజన్ కార్పొరేటర్ గోపినాథ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా వుండాలంటే కేవలం ప్రభుత్వ ప్రయత్నాలు మాత్రమే కాకుండా ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ సూచనలతో పార్కుల పరిసరాలను అందంగా తీర్చిదిద్దడానికి పిచ్చిమొక్కలను తొలగించి కొత్త మొక్కలు నాటే కార్యక్రమంను చేపడతామన్నారు. అలాగే డ్రైనేజీ, నీటి నిల్వల శుభ్రత, పార్కుల చుట్టుపక్కల వున్న కాలువలలో పూడిక తీసి వర్షపు నీరు నిల్వ వుండకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తాండవమూర్తి, సురేష్, గౌతం, 24వ డివిజన్ మేస్త్రీ జ్యోతి బాబు, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో 59వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



చిత్తూరురూరల్, నవంబరు 14 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో శనివారం 59వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలను ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ డా రెడ్డివారి గురువారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారితో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్స వం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈనెల 14నుంచి 20వ తేది వరకు నిర్వహించే వారోత్స వాల్లో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రంధాలయ వారోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాదికారి లక్ష్మీనారాయణ, గ్రంధాలయ కార్యదర్శి శర్మ, డిప్యూటీ లైబ్రేరియన్ లావణ్య, కవులు, కళాకారులు, విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, నవంబర్ 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పురుషోత్తం కుమార్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని దర్శించుకున్న ఏపీ లోకాయుక్త

కాణిపాకం, నవంబర్ 14 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ టి.మల్లిఖార్జున శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్సై నరసింహులు, మండల రెవెన్యూ, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తవణంపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రం తవణంపల్లె వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. సంఘటనకు సంభందించి స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. తవణంపల్లె గ్రామపంచాయతీ జోగివారిపల్లెకు చెందిన తాపీ మేస్త్రీ పి.మధుబాబు(40) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి తన మోటారు సైకిల్‌ను కాణిపాకం–ఉత్తర బ్రాహ్మణపల్లె రోడ్డులో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతలో పడిపోయాడు. దీనితో అతనికి తీవ్రగాయాలయ్యాయి. అతన్ని స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక పీహెచ్‌సీకి తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు చిత్తూరు ప్రభుత్వం అస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈమేరకు మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తవణంపల్లెలో ఎనిమిది నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

తవణంపల్లె, నవంబర్ 14 ప్రభాతవార్త:

జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంభందించి మండలంలో ఎనిమిది నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలకు సంభందించి మల్లకుంట, సరకల్లు, అరగొండ, దిగువమాఘం, మత్యం, ఎగువ తవణంపల్లె, పుణ్యసముద్రం, పట్నం స్వర్ణ గ్రామభవనాల్లో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో తమ తమ నామినేషన్‌లను దాఖలు చేయవచ్చునని తెలిపారు.

పరమహంసలో ఘనంగా బాలలదినోత్సవం

శాంతిపురం, నవంబర్ 14ప్రభాతవార్త



స్థానిక శ్రీపరమహంస యోగానంద విద్యాలయలో బాలల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సి పాల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదినంను బాలల దినోత్స వంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు, మిమిక్రీ, వివిధ కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ అకౌంట్ల ఆడిట్ షెడ్యూల్ వాయిదా

చిత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త :

ప్రస్తుతం పాఠశాల ఉపాధ్యాయులకు పరీక్షలు, వాటి వాల్యుయేషన్, ఎన్నికల విధులు నేపథ్యంలో స్కూల్ మేనేజ్మెంట్ అకౌంట్ల ఆడిట్ షెడ్యూల్ వాయిదా వేయాలని కోరినప్పటికీ సమగ్ర శిక్ష అధికారులు ఏకపక్షంగా ఆడిట్ నిర్వహిస్తుండడంతో ఖండిస్తున్నట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మణి గండన్ పేర్కొన్నారు. ఎస్ ఎం సి ఆడిట్ కార్యక్రమాన్ని వాయిదాలని డిమాండ్ చేస్తూ శనివారం ఫ్యాప్టో నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష ఏపీవో వెంకటరమణ లను కలిసి ఆడిట్ ను బహిష్కరిస్తున్నట్లు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ స్కూల్ గ్రాంట్స్ విత్ డ్రా విధానం సరళీకరణ చేయాలని కోరినప్పటికీ వారు అనుకున్న విధంగానే ఏకపక్షంగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఆడిట్ కి సంబంధించి వెంటర్ విధానంలో పనులు చేపట్టి పూర్తి చేయడం ఇబ్బందికరంగా మారిందని ఈ విషయాన్ని ఇప్పటికే అధికారులకు పలుమార్లు ప్రాతినిధ్యం చేసిన ఫలితం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ మని గండన్, రాష్ట్ర నాయకులు జీవీ రమణ, చిట్టి బాబులు, జిల్లా ఫ్యాప్టో నాయకులు గిరిబాబు యాదవ్, ముక్తార్ అహ్మద్, జగదీష్, ఎస్సీ బాషా, సదాశివరెడ్డి, చంద్రన్, ఢిల్లీ బాబు, అఫ్జల్ భాష, గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ ప్రీమేచ్యూరిటీ దినోత్సవం



తిరుపతి హెల్త్, నవంబర్ 14, ప్రభాతవార్త


ప్రపంచ ప్రీమేచ్యూరిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెలలు నిండకముందే జన్మించిన శిశువుల సంరక్షణ, వారికి అందించాల్సిన వైద్య సేవలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు వివరించారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్యంగా ఎదిగిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నియోనాటాలజిస్టులు డా. ఎం. కిరణ్ కుమార్, డా. లతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెలలు నిండకముందే పుట్టిన పిల్లలకు ప్రత్యేక వైద్య సంరక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఎన్ఐసియు చికిత్స, వెంటిలేటర్ సపోర్ట్, సర్ఫాక్టెంట్ చికిత్స, తల్లిపాలు, కంగారూ మదర్ కేర్ ద్వారా ఎంతోమంది ప్రీమేచ్యూర్ బిడ్డలకు ప్రాణాలు కాపాడి కొత్త జీవితాన్ని అందించగలుగుతున్నామని చెప్పారు. ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన లెవల్ 3 ఎన్ఐసియు, వెంటిలేటర్లు, సిపిఏపి, హెచ్ఎఫ్ఓవి, టిపిఎన్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో శిశువులను ఆసుపత్రికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక నియోనేటల్ అంబులెన్స్ సేవలు కూడా ఉన్నాయని వివరించారు. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ తల్లి, శిశు సంరక్షణకు ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆధునిక వైద్య సదుపాయాలతో నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కంగారూ మదర్ కేర్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ విధానంలో తల్లి లేదా తండ్రి బిడ్డను తమ ఛాతీపై చర్మానికి చర్మం తాకేలా ఉంచడం వల్ల బిడ్డ శరీర ఉష్ణోగ్రత, శ్వాస, బరువు పెరుగుదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఓఓ డా. శ్రీధర్ ముని, నియోనాటాలజిస్టులు డా. ఎం. కిరణ్ కుమార్, డా. లతీష్ కుమార్ రెడ్డి, గైనకాలజిస్ట్ డా. నిహారిక, పీడియాట్రిషియన్ డా. అనంత్ పి., పీడియాట్రిక్ సర్జన్ డా. ప్రసన్న వెంకటేష్ జి., ఎన్ఐసియు బృందం, ఉమెన్ అండ్ చైల్డ్ విభాగం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి నాయుడుపేట వాసుల విరాళం




శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దేశ విదేశాల నుంచి భక్తులు విరాళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాయుడుపేటకు చెందిన పసుపులేటి మస్తానయ్య, సరస్వతమ్మలు కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మేరకు రూ.1,01, 010లనుఆలయఎఇఒలులోకేష్‌రెడ్డి, విద్యాసాగర్ రెడ్డిల ద్వారా ఆలయానికి అందించారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో...సంప్రదాయాలను పాటించండి



శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో సంప్రదాయాలకు తిలోదకాలిచ్చి ఆచార వ్యవహారాలకు అపచారం చేస్తున్నారని అయ్యప్పస్వామి సేవా సమితి వ్యవస్థాపకులు మురళి గురుస్వామి తిర్యంగ శనివారం ఓ ప్రకటనలో ఖండించారు. ఆలయ నిర్మాణానికి అలయ నిర్వహణకు తాము వ్యతిరేకం కాదని కానీ ఇక్కడ జరుగుతున్న విధానాలను మాత్రమే వ్యతిరేకిస్తూ సంప్రదాయాలను ఆచరించమని కోరుతున్నట్లు వివరించారు. కానీ శ్రీకాళహస్తిలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప గుడిలో నిర్వాహకులు ఈ సంప్రదాయాలను అమలు చేయటం లేదని గురుస్వాములు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గురు స్వాములు రాఘవేంద్ర, అంకయ్య, మహేష్, ధర్మయ్య, ఏలు మలై, వెంకటాచలం, చంద్రా,గంగరాజు, మునిరాజా, నాదముని,దేశయ్య, చందు, తరుణ్ గురుస్వాములు తమ అభ్యంతరాన్ని వవెలిబుచ్చారు.

పుస్తకాల పండుగ మొదలైంది



శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం వేదికైంది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాఠకులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞను అందరూ కలిసి చేశారు. చిన్నారులకు నెహ్రూ ఆశయాలు, పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దాత కె. కరుణాకర్ విద్యార్థులకు అందించిన నోటు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లను చిన్నారులకు పంపిణీ చేశారు. బహుమతులు అందుకున్న చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కె. సుబ్రహ్మణ్యం రెడ్డి, జె. షణ్ముగం, కె. కృష్ణమూర్తి, జి. మంజునాథ్, ఉపాధ్యాయులు ఎస్. రాజు, వి. ముని సాయికృష్ణ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడులో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ఏర్పేడు,నవంబర్ 14 ప్రభాతవార్త: ఏర్పేడు శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి బిలాల్ మాట్లాడుతూ పుస్తకాలు మన మంచి స్నేహితులని, ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం పుస్తకాలు చదవాలని చెప్పారు. ఈ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, కథలు చెప్పడం వంటి కార్యక్రమాలు ఉంటాయని గ్రంథాలయ అధికారి బిలాల్ తెలిపారు.


తొట్టంబేడు జడ్‌పిటిసికి సత్కారం



తొట్టంబేడు, నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిచిన రావిళ్ళ మునిరాజ నాయుడుకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. గెలుపు తర్వాత ఆయనను కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటీ పడుతున్నారు. తాజాగా ఒకటవ వార్డు తెలుగుదేశం నాయకుడు పసల రవికుమార్, శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తొట్టంబేడు మండలంలో రోడ్లు,తాగునీరు,విద్య,వైద్యంవంటిమోలిక సదుపా యాల అభివృద్ధికి మునిరాజానాయుడు ప్రాధాన్యత ఇస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు

చిన్నారుల మూత్రపిండాల అత్యవసర చికిత్సలు అనే అంశం మీద రెండు రోజుల కార్యశాల

తిరుపతి హెల్త్, నవంబర్ 14, ప్రభాతవార్త



ఎస్వీ వైద్య కళాశాల చిన్న పిల్లల విభాగం నందు చిన్నారుల మూత్ర పిండ అత్యవసర చికిత్సలో వైద్యుల నైపుణ్యాభివృద్ధికిపై కార్యశాల. చిన్నారుల్లో మూత్రపిండాల సమస్యలను సకాలంలో గుర్తించి, ప్రాణరక్షక చికిత్స అందించే వైద్యుల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో 8వ పీడియాట్రిక్ డయాలసిస్ అండ్ థెరప్యూటిక్ అఫెరిసిస్ మాడ్యూల్ ఫర్ ఎమర్జెన్సీ శిక్షణ కార్యక్రమాన్ని తిరుపతిలోని ఎస్.వి. వైద్య కళాశాల చిన్నపిల్లల వైద్య విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నారని అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 69 మంది వైద్య ప్రతినిధులు 10 మంది నిపుణులైన అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ అధ్యక్షులు, చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఏ.ఎస్. కిరీటి మాట్లాడుతూ మూత్రపిండాల పనితీరు దెబ్బతినడాన్ని సకాలంలో గుర్తించి చికిత్స అందించడం చిన్నారుల ప్రాణాలను కాపాడటంలో కీలకం అని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ కార్యదర్శి, ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎస్. అంజన్ కుమార్ మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్న చిన్నారుల్లో అక్యూట్ కిడ్నీ ఇంజ్యూరీకి పెరిటోనియల్ డయాలసిస్ సులభమైన, సమర్థవంతమైన, ప్రాణరక్షక చికిత్స. అధునాతన డయాలసిస్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో ఇది ఎంతో ఉపయోగకరం తెలిపారు. మాజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ. అరుముగం నిర్వాహకులు, పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్విఆర్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునిమోహన్, డాక్టర్ దీప్తి, చిన్న పిల్లల వైద్య విభాగ అధ్యాపకులు, పీజీ వైద్య విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్లు వైద్యులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలకు జార్జ్ రెడ్డి, శ్రీహరి స్ఫూర్తి

ఎస్వీయూలో అమరవీరులకు విద్యార్థుల నివాళి



తిరుపతి విద్య, నవంబర్ 14 ప్రభాత వార్త

విద్యార్థుల హక్కుల సాధన, సమాజ మార్పు కోసం పోరాడిన జార్జ్ రెడ్డి, శ్రీపాద శ్రీహరి ఆశయాలను కొనసాగిస్తామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ) నాయకులు స్పష్టం చేశారు. శనివారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రకాశం భవనం ఎదుట పీడీఎస్‌యూ తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించి వారికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ జార్జ్ రెడ్డి మరణానంతరం విద్యార్థి ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకుని రాష్ట్రవ్యాప్తంగా పీడీఎస్‌యూ భావజాలాన్ని విస్తరించడంలో కామ్రేడ్ శ్రీపాద శ్రీహరి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. విద్యార్థుల్లో హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై గళమెత్తడంతోపాటు సమాజంలో మార్పు కోసం వారు సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరులు చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి జార్జ్ లోకేష్, రాష్ట్ర కార్యవర్గ నాయకురాలు కె. మానస, జిల్లా ఉపాధ్యక్షుడు కె. నరేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మేఘనతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.


వృద్ధురాలి ఆచూకీ తెలియక కుటుంబ సభ్యుల ఆందోళన



చంద్రగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: వృద్ధురాలి ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నరశింగాపురంకు చెందిన ఎస్.మునికృష్ణయ్య భార్య ఎస్.కుమారి (69) గత 30 ఏళ్ళుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నెల 2న తన చిన్న కుమారుడు ఎస్.గోవర్ధన్‌తో తిరుపతి, ఆర్‌సి రోడ్డులోని రైతు బజార్‌కు వెళ్ళారు. అక్కడి నుండి వస్తున్న క్రమంలో ఆమె కుమారుడి నుండి తప్పిపోయారు. అప్పటి నుండి ఆర్‌సి రోడ్డు సమీప ప్రాంతాలను గాలించినప్పటికీ ఆమె ఆచూకీ తెలియలేదని అన్నారు. ఈ క్రమంలో తిరుపతి ఎస్వీయు క్యాంపస్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కుమారి తప్పిపోయిన సమయంలో ఆకుపచ్చని చీర, పసుపు రంగు జాకెట్ ధరించివున్నట్లు తెలిపారు. ఛామన ఛాయ రంగులో 5 అడుగుల ఎత్తు వుంటుందన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9912851392 నంబర్‌కు గానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని కోరారు.

మిట్టగంగమ్మ ఆలయ గర్భగుడి విమాన గోపురం నిర్మాణానికి విరాళం

పిచ్చి విశాలాక్షి జనార్ధన్ రెడ్డి దంపతులు రూ.6 లక్షలు వితరణ



చంద్రగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: మిట్టగంగమ్మ ఆలయ గర్భగుడి విమాన గోపురం నిర్మాణానికి చంద్రగిరికి చెందిన పిచ్చి విశాలాక్షి జనార్ధన్ రెడ్డి దంపతులు, వారి ముని మనవడు పిచ్చి లిహాన్ రెడ్డి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డికి రూ.6 లక్షలు విరాళం అందజేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించాలని చైర్మన్ కోరడంతో ఆ మేరకు పిచ్చి విశాలాక్షి జనార్ధన్ రెడ్డి దంపతులు శనివారం ఈ మేరకు స్పందించారు. ఈ సందర్భంగా ఆలయం వద్దకు చేరుకున్న దంపతులకు ఆయన సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, వేదాశీర్వాదం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆమ్మవారి ఆశీస్సులు దాత కుటుంబంపై పరిపూర్ణంగా వుండాలని ఆకాంక్షించారు.

పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిపై మరమ్మతు పనులు

వార్త కథనానికి స్పందన

నారాయణవనం, నవంబర్ 14 ప్రభాతవార్త :

పుత్తూరు నుంచి నారాయణవనం మండలం పాలమంగళం వరకు జాతీయ రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి శనివారం మరమ్మతు పనులను చేశారు. ప్రధానంగా పుత్తూరు నారాయణవనం వరకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరిగేవి. దీనిపై వార్త జాతీయ దినపత్రికలో ఈనెల 8న అమాయకుల ప్రాణాలను హరిస్తున్న జాతీయ రహదారి అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. ఈ వార్త కథనానికి స్పందించి అధికారులు శనివారం మరమ్మతు పనులు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

తిరుచ్చివాహనంపై భక్తులకు దర్శనిమిచ్చిన కల్యాణవేంకటేశ్వరుడు

నారాయణవనం, నవంబర్ 14 ప్రభాతవార్త :




నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శనివారం సందర్భంగా భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం అభిషేకించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. 6గంటల నుంచి గంటపాటు ఊంజల్‌సేవ నిర్వహించారు.

కేవీబీపురం మండలంలో గెలిచింది వైసీపీనే : గవర్ల కృష్ణయ్య



కేవీబీపురం, నవంబరు 14 ప్రభాతవార్త: కేవీబీపురం మండలంలో జడ్పీటీసీ వైసీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని, కానీ అధికారులు,నాయకులు అండదండలతో కౌంటింగ్‌లో తెలుగుదేశం మోసం చేసి గెలిచారని వైసీపీ పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య పేర్కొన్నారు. కేవీబీపురం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎన్నికల విజయాలపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళ ఎదురుగా కౌంటింగ్‌లో ఒకటికి నాలుగు సార్లు కౌంటింగ్ చేయ డం అధికారులను మభ్యపెట్టడం, ఇంతటి మోసంగా ఎప్పుడు మేము చూడలేదని, గెలిచింది మా వైసీపీ ఎంపీటీసీలు అని తెలిపారు. మూడు గంటలకే వైసీపీ పార్టీ ఎంపీటీసీ గెలిచారని నోటీసు బోర్డులో కూడా రాశారని, కానీ రాత్రి 11 గంటల వరకు అంతా వాళ్లే గెలిచినట్లు చూపించుకున్నారని ఎద్దేవా చేశారు.

తిరుగులేని నాయకుడు తొలి ప్రధాని నెహ్రూ



తిరుపతి, నవంబర్ 14ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో శనివారం భారత దేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలను జరుపుకున్నారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నెహ్రూ చిత్రపటాన్ని ఉంచి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో నెహ్రూ రాజకీయ ప్రస్థానం మొదలైనా సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, ప్రజల్లో అపారమైన ఆదరణ పొందారని చెప్పారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ప్రగతికి పునాదులు వేసింది ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు, భిన్నత్వంలో ఏకత్వం జవహర్ లాల్ నెహ్రూ లక్ష్యం అన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి ,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంగాటి గోపాల్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు ,నాయకులు చిత్తూరు శివశంకర్ ,మల్లికార్జున, గౌతం, కుమార్, ధవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల స్థాపనలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి హెల్త్, నవంబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నంలో నవంబర్ 12,13వ తేదీల్లో జరిగిన 31వ సిఐఐ భాగస్వామ్య సదస్సులో దేశంలోనె ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా పెట్టుబడుల గమ్యస్థానంగా విశాఖ సదస్సు నిలిచిందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల రాక్షస పాలన నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ దూకుడుతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో, ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా నిలిపారని పేర్కొన్నారు. విశాఖ ప్రధాన సమ్మిట్ కలిపి మొత్తం 303 ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా రాష్ట్రానికి 9.89 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 3,48,309 ఉద్యోగా, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. 2024 జూన్ నుంచి ఇప్పటికే 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాలు మంజూరు కాగా, 303 ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకోవడం కూటమి ప్రభుత్వ ట్రాక్ రికార్డ్ అన్నారు.

ఘనంగా జాతీయ బాలల హక్కుల దినోత్సవం




రేణిగుంట, నవంబర్ 14, ప్రభాత వార్త: రేణిగుంట మండలం అన్నాస్వామి పల్లిలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో, చైల్డ్ రైట్స్ యు సంస్థ సహకారంతో శనివారం చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ బాలలే దేశానికి తరగని సంపదని, వారి రక్షణ, సంరక్షణ ప్రభుత్వంతో పాటు సమాజ బాధ్యతని పేర్కొన్నారు. ప్రగతి మండల కో ఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులు ఉన్నాయని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాలల హక్కులపై అవగాహన కల్పించేందుకు నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో కొత్తగా ఎదురవుతున్న సమస్యల నుంచి బాలల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు బాధ్యత తీసుకోవాలని సంస్థ నిర్వాహకులు సురేష్ సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, బాలల సంఘం సభ్యులకు తాళ్లాట తాళ్లు, క్రికెట్ బంతులు, ఆట వలయాలను ప్రగతి సంస్థ తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహనతోనే ఆరోగ్యకరమైన జీవితం



రేణిగుంట, నవంబర్ 14 ప్రభాతవార్త: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు శనివారం రేణిగుంట పట్టణం వేణుగోపాలపురం ప్రాంత ప్రజలకు మధుమేహంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ మధుమేహాన్ని ముందుగానే గుర్తించి నియంత్రించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కుటుంబ చరిత్ర వ్యాధికి ప్రధాన కారణాలన్నారు. తరచూ దాహం, అధిక ఆకలి, మూత్ర విసర్జన, బరువు తగ్గడం, అలసట, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటూ, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని, పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుబాటులో ఉన్న ఉచిత మధుమేహ పరీక్షలు, వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్‌సరస్వతి,ఏఎన్ఎంలోహిత,ఆశాకార్యకర్తలులక్ష్మీప్రసన్న, శశిరేఖ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం



27 శాతం వాటాకు బదులు 94 స్థానాలే కేటాయింపు

తిరుపతి విద్య, నవంబర్ 14 ప్రభాత వార్త స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడంలో అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆరోపించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీల్లో బీసీలకు కేటాయించిన సర్పంచ్ స్థానాలు ఆశించిన స్థాయిలో లేవని అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 807 గ్రామ పంచాయతీలు ఉండగా, కోర్టు కేసుల కారణంగా 30 పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. మిగిలిన 777 పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు.ఈ 777 పంచాయతీల్లో బీసీలకు 42 జనరల్, 52 మహిళా స్థానాలు కలిపి మొత్తం 94 మాత్రమే కేటాయిం చారని వివరించారు. బీసీలకు 27 శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన సుమారు 210 సర్పంచ్ స్థానాలు దక్కాల్సి ఉండగా, అందులో సగానికి కూడా చేరని విధంగా కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. స్థానిక పాలనలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించాలంటే రిజర్వేషన్ల కేటాయింపుల్లో న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించి, బీసీలకు 27 శాతం వాటా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత కేటాయింపులను పునఃపరిశీలించి, అవసరమైన సవరణలతో తదుపరి ఉత్తర్వులు జారీ చేయాలని డాక్టర్ నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బాలికలు లక్ష్యంతో ఉన్నత స్థానాలకు ఎదగాలి




బాలల దినోత్సవంలో వక్తల సూచన

తిరుపతి విద్య, నవంబర్ 14 ప్రభాత వార్త

బాలికలు విద్యకు ప్రాధాన్యమిస్తూ, జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దే శించుకుని సమాజంలో ఉన్నత స్థానా లను సాధించాలని పలువురు వక్తలు సూచించారు. నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించు కుని శనివారం సరోజినీ నాయుడు రోడ్డులోని ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహం, పరిశీలన గృహంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రతినిధి కె. నాయుడు మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో జీవిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.న్యాయవాది చెంచు కుమార్ మాట్లాడుతూ బాలికలకు అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించేందుకు న్యాయ సేవల విభాగం సిద్ధంగా ఉంటుం దని తెలిపారు. నగరికి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పాల్ క్రాస్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించడంతో పాటు భవిష్యత్తులో ఇతరులకు సహాయపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో చైల్డ్‌లైన్ 1098 ప్రతినిధి బాలాజీ నాయక్, రైల్వే చైల్డ్‌లైన్ ఇన్‌చార్జి, సిబ్బంది పాల్గొని బాలికలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. బాలల రక్షణ, సహాయం కోసం అందుబాటులో ఉన్న 1098 హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలంటీర్లు బాలికలతో కేక్ కట్ చేయించి వేడుకల్లో భాగస్వాములయ్యారు. గృహ పర్యవేక్షణాధికారిణి సి. నయోమి, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.


బాలల దినోత్సవ వేడుకల్లో చిన్నారులకు పలకలు, బిస్కెట్లు, చాక్లెట్ల పంపిణీ



తిరుపతి విద్య, నవంబర్ 14 ప్రభాత వార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీవీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం లో చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన పిల్లలకు పలకలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేసి వారిలో ఆనందాన్ని నింపారు. ఏడుకొండలు, శివ, పద్మనాభం, ఎంఈఓ బాలాజీ, రమణ తదితరులు పాల్గొని చిన్నారులకు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలతో ఆప్యాయంగా గడుపుతూ వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ చిన్నారులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, ఇతర పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, వాటి ద్వారా శారీరక ఎదుగుదలతోపాటు ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు పోషకాహారం అందించడంతోపాటు ప్రాథమిక విద్య, క్రమశిక్షణ, సామాజిక అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమావతి , కార్యకర్తలు, హెల్పర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

గురుకుల పిల్లలతో పచ్చని పండుగ



శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: కాసా గార్డెన్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. పుస్తకాల్లో చదివిన వ్యవసాయాన్ని పిల్లలు స్వయంగా చేతులతో చేసి చూపించారు. పాఠశాల ఆవరణమంతా పచ్చని ఆకుకూరల మొక్కలతో, విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాధవీలత మాట్లాడుతూ ఐదు సెంట్ల స్థలంలో ఐదు రోజుల ముందుగానే భూమిని సిద్ధం చేసి వివిధ రకాల విత్తనాలు నాటినట్లు తెలిపారు. కేవలం విత్తనాలు నాటడంతో ఆగకుండా ప్రతిరోజూ విద్యార్థులు మొక్కలకు నీరు పోస్తూ వాటి సంరక్షణ చేపట్టారని వివరించారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఆవరణలో పెంచిన ఆకుకూరల మొక్కలను

మున్సిపల్ ఎన్నికలైనా ప్రజాస్వామ్యబద్ధంగా జరిపించండి

-ఎన్నికల కమిషనర్ ను కలిసిన శ్రీకాళహస్తి వైఎస్సార్సీపీ నేతలు



శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు భూమన అభినయ్‌రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో టీడీపీ శ్రేణులు మహిళల చీరలు లాగడం, నామినేషన్లకు వచ్చిన వారిపై దాడులు చేసి తలలు పగలగొట్టడం, కార్లు ధ్వంసం చేయడం, బైకులు కాల్చడం, నామినేషన్ పత్రాలను చించివేసి హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని వారు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో జరిగిన దాడులను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నప్పటికీ, స్క్రూటినీ పేరుతో పత్రాలను చించివేసి అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారని వారు ఆరోపించారు. దీనిని కూడా ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్లు వేసేందుకు తగిన భద్రత కల్పించాలని కోరారు. శ్రీకాళహస్తి 44 వార్డులలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసేలా భద్రత కల్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ లో టీడీపీకి అనుకూలంగా బ్యాలెట్ కట్టలను రిపీట్ చేసి గెలిచినట్లు ప్రకటించారని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశించినప్పటికీ ఆర్డీఓ రీకౌంటింగ్ నిర్వహించకపోవడాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కౌంటింగ్ సమయంలో విద్యుత్ అంతరాయం, జనరేటర్ ఉన్నప్పటికీ ఆన్ చేయకపోవడం, బ్యాలెట్ పత్రాలను కిటికీలో నుంచి బయటకు పడేయడం వంటి ఘటనలను వివరించారు.

స్విమ్స్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహణ

- విజేతలను అభినందించిన స్విమ్స్ సంచాలకులు జగదీష్



తిరుపతి హెల్త్, నవంబర్ 14 ప్రభాతవార్త: వైద్య విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు, సమకాలీన వైద్య పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి విద్యా పోటీలు ఎంతగానో దోహదపడతాయని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ గూడూరు జగదీష్ పేర్కొన్నారు. స్విమ్స్ ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్, ఎంబీబీఎస్ విద్యార్థుల క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరు జగదీష్ మాట్లాడుతూ వైద్య విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, నిరంతర అభ్యాసం, పరిశోధనా దృక్పథం, ఆచరణాత్మక పరిజ్ఞానం, సమయస్ఫూర్తితో కూడి ఉండాలని అన్నారు. వైద్య రంగంలో ప్రతిరోజూ నూతన ఆవిష్కరణలు, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వైద్య విద్యార్థులు నిరంతరం తమ విజ్ఞానాన్ని నవీకరించుకోవాలని సూచించారు. క్విజ్ పోటీలు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించడమే కాకుండా, వేగంగా ఆలోచించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, బృందస్ఫూర్తితో పనిచేయడం వంటి నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, థైరాయిడ్ వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత తదితర ఎండోక్రైన్ సంబంధిత వ్యాధులపై వైద్య విద్యార్థులు లోతైన అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు. స్విమ్స్ ఎండుక్రైల్నజీ విభాగం నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరినీ, ముఖ్యంగా బహుమతులు సాధించిన విజేతలను అభినందిస్తూ, కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ఎండోక్రైనాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ అలోక్ సచన్, అధ్యాపకులు, వైద్యులు, సిబ్బందిని డాక్టర్ జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ అలోక్ సచన్, ఎస్పీఎంసీడబ్ల్యు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా అభిప్రాయాలు సేకరణ: కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిష్కరించిన అనంతరం సమస్యల పరిష్కార ప్రక్రియపై ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్, వాట్సాప్ ఆధారిత ఫీడ్బ్యాక్ సేకరణ విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని కలెక్టర్ సుమిత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఫిర్యాదుల పరిష్కారమానంతరం ముఖ్యమంత్రి కార్యాలయ కాల్ సెంటర్ ప్రతినిధులు ఫోన్ ద్వారా ఫిర్యాదుదారులను సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని తెలిపారు. అలాగే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఫిర్యాదుల పరిష్కారంపై, ఫిర్యాదుల పరిష్కార సహాయకుల ప్రవర్తన పై, అందించిన పరిష్కారం పై తమ సంతృప్తి లేదా అసంతృప్తిని ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాన్ని తెలియజేసుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఫిర్యాదుల పరిష్కార సహాయకులు ప్రజలకు క్యూఆర్ కోడ్, వాట్సాప్ ఫీడ్ బ్యాక్ విధానాలపై వివరించాలన్నారు. అన్ని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో క్యూఆర్ కోడ్లను స్పష్టంగా కనిపించే ప్రదేశాలలో ప్రదర్శించాలన్నారు.

సర్టిఫికేట్ల కోసం తిప్పలు

శ్రీకాళహస్తి రూరల్,నవంబర్ 14 ప్రభాతవార్త: నియోజకవర్గంలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల హడావిడి, సందడి చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేషన్లు దాఖలు చేయాలనుకునే ఆశావహులు నామినేషన్లను దాఖలు చేయటానికి కులధృవీకరణతో పాటు పోలీసులు క్లియరెన్స్ సర్టిఫికేట్లును జారి చేయాల్సి ఉంటుంది. అయితే ఓ వైపు కూటమిలోని మూడు పార్టీలు, వైకాపాకు చెందిన వారు. వామపక్షాల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అంతేకాక తెలుగుదేశం నాయకుడు తన వద్దకు వచ్చిన వారందరిని నామినేషన్లు వేయమంటూ సూచించటంతో క్లియరెన్స్ సర్టిపికేట్ల కోసం పోలీసు స్టేషన్ వద్ద పడిగాపులు పడుతున్నారు. అయితే సర్వర్లు మొరాయిస్తున్నట్లు 'ఎరర్ చూపుతున్నట్లు' సమాచారం, దాంతో సర్టిపికేట్లు వస్తాయా, లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇటు పోలీసు స్టేషన్ రెవెన్యూ కార్యాలయాల వద్ద సర్టిపికేట్ల కోసం పడిగాపులు పడుతున్న నాయకుల అవస్థలు చూపరులను ఆయ్యో! అంటూ పెదవి విరుస్తున్నారు.

ఆసియా కప్‌లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం

-తిరుపతిలో క్రీడాభిమానులు సంబరాలు



తిరుపతి, నవంబర్ 14ప్రభాతవార్త: అండర్19 ఆసియా కప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత జట్టు అద్భుత విజయం సాధించిన సందర్భంగా తిరుపతిలో క్రీడాభిమానులు సంబరాలు నిర్వహించారు. స్థానిక అన్నమాచార్య కళామందిరం వద్ద గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతబట్టి "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేస్తూ విజయోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి భారత జట్టుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి, పురోహితుడు మురళి స్వామి, హనుమంతరావు లు మాట్లాడుతూ, ఏ టోర్నమెంట్ అయినా, ఏ వేదికపై జరిగినా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. అండర్19 జట్టు ప్రదర్శించిన ప్రతిభ దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా భారత క్రికెట్ జట్టు ఇదే విజయ పరంపరను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు మురళి స్వామి, చిత్రపు హనుమంతరావు, మల్లారపు రవిప్రసాద్, శరవణ, జయంత్ కుమార్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పెరియస్వామి, రామ్‌కుమార్, రూపేష్, మురళి, హేమంత్, మమతారెడ్డి, జయమ్మ, భాషాలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారినే...గెలిపించండి

శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త: మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి పిలుపునిచ్చారు. ఓటు వేసే ముందు అభ్యర్థి గతంలో ప్రజల కోసం ఏం చేశాడు, సమస్యలపై ఎంత పోరాడాడు అనేది చూడాలని అన్నారు. డబ్బు, హామీలు చూసి కాకుండా, ప్రజల గొంతుకగా నిలిచే వారిని ఎన్నుకోవాలని సూచించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు సీపీఐ నియోజకవర్గ సమితి సమావేశం వై. ఎస్. మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రజా సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం, మురుగునీటి కాలువల సమస్యలు, వీధిలైట్ల నిర్వహణ వంటి అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శులు వై.ఎస్. మణి, సి.హెచ్. శివ, రూరల్ మండల కార్యదర్శి ఎం. శివకుమార్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున, మనీ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి దుర్మరణం

పలమనేరు, నవంబర్ 14 ప్రభాతవార్త: పలమనేరు పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో శనివారం ఉదయం ఓ మోటార్ సైకిల్ పాలవానును ఢీకొన్న సంఘటనలో యశ్వంత్ 25 అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం చెందాడు. రామకుప్పంకు చెందిన యశ్వంత్ బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు ఈ నేపథ్యంలో తన స్నేహితుడు పుంగనూరుకు చెందిన చైతన్యతో కలిసి పలమనేరులోని గుడియాత్తం రోడ్డులో ఓ జిమ్ముకు వచ్చాడు. తిరిగి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న పాలవ్యానును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో యశ్వంత్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా అతని స్నేహితుడు చైతన్య కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మృతదేహాన్ని శవ పరీక్షకు. గాయపడ్డ యువకుని చికిత్స కోసం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

19న తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

- అదే రోజు కోఆప్టెడ్ సభ్యుడి ఎన్నికకు ప్రత్యేక సమావేశం

- ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

తిరుపతి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండల పరిషత్‌లో నూతన పాలకవర్గం కొలువుదీరేందుకు ముహూర్తం ఖరారైంది. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో సభ్యులు ఎన్నికైన నేపథ్యంలో ఈనెల 19వ తేదీన మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు కోఆప్టెడ్ సభ్యుడి ఎన్నిక నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి డాక్టర్ యశ్వంత్ వెల్లడించారు. ఈనెల 19న ఉదయం 10 గంటలలోపు కోఆప్టెడ్ సభ్యుడి పదవికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, అనంతరం అర్హత పొందిన అభ్యర్థుల జాబితా ప్రచురణ చేపడతారు. మధ్యాహ్నం ఒంటిగంటలోపు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కోఆప్టెడ్ సభ్యుడి ప్రమాణ స్వీకారంతో పాటు ఎన్నికకు సంబంధించిన ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ చేపట్టనున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల అనంతరం మండల పరిషత్ పగ్గాలు చేపట్టే అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

కూటమి కౌన్సిలర్ల జోడు పదవులకు చెక్ పడేనా!

సూళ్లూరుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మున్సిపల్ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించి ప్రస్తుతం నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్న వారిఅంశంపై పట్టణంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. మున్సిపాలిటీలోని 20వ వార్డు నుంచి గెలుపొందిన అలవల వెంకట శ్రీనివాసులు ప్రస్తుతం శ్రీచెంగాళమ్మ దేవస్థాన జీర్ణోద్ధరణ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. అలాగే 28వ వార్డు నుండి గెలుపొందిన ఎడకుప్పం రాజగోపాల్ బాలచంద్ర ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా ఉన్నారు. వీరిద్దరూ టిడిపి తరఫున వార్డు సభ్యులుగా గెలుపొందారు. రెండవ వార్డ్ నుంచి బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన తాటిపర్తి ఆదినారాయణరెడ్డి శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా కొనసాగుతున్నారు. కాగా ఈ ముగ్గురు సభ్యులు జోడు పదవుల్లో ఉండడం చర్చ నియాంశంగా మారింది. వీరిలో ఎడకుప్పం రాజగోపాల్ బాలచంద్ర ఎఫ్ఎసిఎస్‌కు సంబంధించి త్వరలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉండడంతో బాలచంద్ర వార్డు సభ్యులుగానే కొనసాగే అవకాశాలు కనబడుతున్నాయి. మిగతా ఇద్దరువార్డు సభ్యులు అలవల వెంకట శ్రీనివాసరావు, తాటిపర్తి ఆదినారాయణ రెడ్డిలు తమ నామినేటెడ్ పదవులకు రాజీనామా చేస్తారా అనే అంశం కూటమి పార్టీల పెద్దలు నిర్ణయించవలసి ఉంది. ఈ విషయమైకూటమి పార్టీలకు చెందిన కార్యకర్తల్లో విస్తృతమైన చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పదవికి సంబంధించి చైర్మన్‌గా ఉన్నతాటిపర్తి ఆదినారాయణ రెడ్డిపదవి చేపట్టి సుమారు 16 నెలలు కావస్తుంది. శ్రీచెంగాలమ్మ జీర్ణోద్ధరణ కమిటీ సభ్యులుగా ఉన్న అలవల వెంకట శ్రీనివాసరావు పదవిని చేపట్టి సుమారు నాలుగు నెలలు మాత్రమే అయింది.

మూడు కేంద్రాలలో పంచాయతీలకు నామినేషన్లు

సూళ్లూరుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని 19 పంచాయతీలకు సంబంధించి మూడు కేంద్రాలలో నామినేషన్ వేసే విధంగా ఏర్పాటు చేశారు. ఆబాక, సామంత మల్లం, మన్నే ముత్తెరి, కోట పోలూరు, ఎన్.వి కండ్రిగ గ్రామాలకు సంబంధించి కోట పోలూరులోని స్వర్ణ గ్రామం పంచాయతీ భవనంలోనీ నామినేషన్ కేంద్రంలో, దామా నెల్లూరు, మంగా నెల్లూరు, మంగళంపాడు, వెలగల పొన్నూరు, సుగ్గ పల్లి, ఉగ్గుముడి, మతకాముడి, ఇలుపూరు గ్రామాలకు సంబంధించి మంగళంపాడు పంచాయతీ భవనంలో నామినేషన్‌లు వేసే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే కెసి ఎన్ గుంట, గోపాల్ రెడ్డి పాలెం, కుదిరి, కోరిడి, దామరాయి, కడపట్ర గ్రామా పంచాయతీలకు సంబంధించి కెసిఎన్ గుంట పంచాయతీ భవనంలో నామినేషన్లు స్వీకరణ ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలో 19 పంచాయతీలకు సంబంధించి మొత్తం 30533 వేల మంది జనాభా ఉండగా ఇందులో 24214 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

సూళ్లూరుపేటలో బాలల దినోత్సవం వేడుకలు



సూళ్లూరుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలికల హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్బులకు చెందిన సాయిరాం, గణేష్ గుప్తా, సునీత, గౌతమి, పద్మజ, త్రిపుర, కాకుమాని సావిత్రి, హాస్టల్ వార్డెన్ కవితలు పాల్గొన్నారు.

సమాజ చైతన్యంలో గ్రంథాలయాల కీలక పాత్ర



సూళ్లూరుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: సమాజాన్ని చైతన్యం వంతం చేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమ య్యేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ చెంగాళమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు చిట్టేటి పెరుమాళ్, వంక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణి



సూళ్లూరుపేట, నవంబర్ 14 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ డా. విరూపాక్షరెడ్డి అధికార పర్యటన ను పురస్కరించుకొని శనివారం స్థానిక మునిసిపల్ సమావేశమందిరం జరిగిన ప్రత్యేక కార్యకమంలో మునిసిపల్ కార్మికులకు విరూపాక్ష రెడ్డి చేతులు మీదుగా దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా విరూపాక్షరెడ్డి మాట్లాడు తూ ప్రపంచ దేశాలలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు కారణముగా ప్రపంచంలోని ప్రజలు ఆరోగ్యాంగా ఉంటున్నారని అన్నారు. మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం రీజియన్ చైర్మన్ డా. ఆదిశేషారెడ్డి నివాసంలో గవర్నర్ సభ్యులుతో ముఖాముఖి సమావేశమై క్లబ్ స్థితిగతులు, సేవా కార్యక్రమాలు, సభ్యత్వం, భవిష్యత్ కార్యాచరణల గురించి చర్చించిన అనంతరం, ఆయన సలహాలు, సూచనలను పాటిస్తామని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ అరుణకుమారి, సెక్రటరీ వసుందర , ట్రెజరర్ సి మురళీధర్, డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్స్ పియస్ జెట్టి, వైస్ ప్రెసిడెంట్స్ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వివిఆర్‌కె యాచేంద్ర సేవల మరువలేనివి



వెంకటగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే వివిఆర్కె యాచేంద్ర 103వ జయంతి సందర్భంగా అనుగ్రహానికి పూలమాలు చేసే అభిమానులు, వైసీపీ నాయకులు నివాళులర్పించారు. రాజా యాచేంద్ర ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా అనేక సేవలు అందించాలని తెలిపారు. నీతి నిజాయితీకి అయిన మారుపేరు అన్నారు. రాజాలు వారి ఆశలు అన్నిటిని పేదలకు దానంగా ఇచ్చారని గుర్తు చేశారు. వారు పాఠశాలలు, హాస్పటల్ కూడా పేదల కోసం ఏర్పాటు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఢిల్లీ బాబు, కౌన్సిలర్స్ కామాక్షమ్మ, మాజీ కౌన్సిల్ అఫ్ ఎమ్మెల్యే నారాయణ, రమేష్, కోటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జవహర్లాల్ నెహ్రూ సేవలు మరువలేని

- మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్

వెంకటగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: దేశ మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటాల్లో కూడా ఆయన పాల్గొన్నారని తెలిపారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానేతని తెలిపారు. డీలిమిటేషన్ ప్రక్రియను మోడి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి కోరారు.

భక్తులకు దర్శనం వచ్చిన అయ్యప్ప స్వామి



వెంకటగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త: పట్టణంలోని మల్లమ్మ గుడి వీధిలో వెలసి ఉన్న ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విభూది అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం పురస్కరించుకొని అయ్యప్ప స్వామికి విభూది అలంకరణ చేశారు. మాల ధరలో ఉన్న భక్తులు అయ్యప్ప నామస్మలమలతో శరణాలు చెప్పారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పడిపూజ నిర్వహించారు.

శనీశ్వరునికి ప్రత్యేక పుష్పాలంకారం



శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఓ మోస్తరు భక్తులు కనబడ్డారు. ఉదయం నుంచి పరివార దేవతల విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనీశ్వరాయం వద్ద ఆలయ అర్చకులు రామకృష్ణ ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఓ వైపు శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలతో పాటు అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద స్వామికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. దాంతో భక్తులు తమ ఇష్టదైవాలను దర్శించుకుంటూ మొక్కులు మొక్కుకుంటున్నారు.

దోష నివారణ పూజల్లో జిల్లా వ్యయ పరిశీలకులు పూజలు



శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జిల్లా వ్యయపరిశీలకులు, మహబూబ్ బాషా దంపతులు జరిపించుకున్నారు. ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో ప్రత్యేక స్వాగతం పలికారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలుతో పాటు ఎఇఓ లోకేష్‌రెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

కాణిపాకం లడ్డూపోటులో ఈఓ విస్తృత తనిఖీలు



కాణిపాకం, నవంబర్ 14 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం లడ్డూపోటులో శనివారం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం లడ్డూపోటులో అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో కాణిపాకం లడ్డూపోటులో ఈఓ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా లడ్డూ పోటులో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఈపరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అని ఆయన పరిశీలించారు. పోటులో అగ్నిప్రమాదాలు జరుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆలయ విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆలయ పోటు సూపరెండెం దివాకర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

షిర్యాదులకు, ప్రచారానికి ఎంతో తేడా ఉంది



తొట్టంబేడు,నవంబర్ 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో వడ్డీ వ్యాపారుల ఆగడాలంటూ జరుగుతున్న లొల్లిపై శ్రీకాళహస్తి డీఎస్పీ పావని స్పందించారు. తొట్టంబేడు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుకు చాలా తేడా ఉందని ఆమె స్పష్టం చేశారు. డి.ఎస్.పి పావని మాట్లాడుతూ బాధిత మహిళ మేఘమాల శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారని డీఎస్పీ తెలిపారు. అందులో వడ్డీ డబ్బుల కోసం ఒత్తిడి చేస్తున్నారని మాత్రమే పేర్కొన్నారని అన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నట్లుగా తనను బలవంతంగా తీసుకెళ్లినట్లు గానీ, దాడి చేసినట్లు గానీ ఆమె తన ఫిర్యాదులో ఎక్కడా ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులో లేని విషయాలను సోషల్ మీడియాలో పెద్దది చేసి చూపించడం సరికాదని డీఎస్పీ అన్నారు. పోలీసుల దగ్గర ఉన్న రికార్డు ప్రకారం మాత్రమే చర్యలు తీసుకోగలమని వివరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు స్వభావం రీత్యా కేసు నమోదు చేయడానికి కోర్టు అనుమతి తప్పనిసరి అని, అందుకే ఆమెకు స్టేషన్ రిసిప్ట్ అందజేశామని డీఎస్పీ వివరించారు. సోమవారం కోర్టు అనుమతి లభించిన వెంటనే కేసు నమోదు చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో తొట్టంబేడు సిఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ బి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామంతో భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

తిరుపతి, నవంబర్ 14ప్రభాతవార్త:పుణ్యక్షేత్రం తిరుపతి నగరం శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఉదయం బ్రహ్మముహూర్తానికే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభమైంది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ముగించారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, సుధాకర్ చౌదరి, మునినాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, భాస్కరాచారి, వాసుదేవ రెడ్డి, గుండాల



గోపీనాథ్‌రెడ్డి, కృష్ణంరాజు, దశరథ రెడ్డి, హనుమంతరావు, పురుషోత్తమ యాదవ్, వెంకటరమణ, మేకల గంగయ్య, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, ఎల్ కృష్ణయ్య, మధు, అరుణమ్మ, జయమ్మ,, ధనమ్మ, విజయ కుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ, రేవతి, ఉమా జి, పద్మ, వై పద్మావతి, ధనమ్మ, కల్పన, నాగరాజామ్మ, పద్మావతి, లు పాల్గొన్నారు.

చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయ విద్యార్థులకు



తిరుపతి, నవంబర్14 ప్రభాతవార్త: చెన్నారెడ్డికాలనీలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయం విద్యార్థులకు శనివారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉదారతతో వితరణ చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, అవసరాలు, భవిష్యత్తు ఆశయాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల కోరికతో అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇతర విద్యా సామగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్పీ సుబ్బరాయుడు ప్రోత్సహించారు.